క్లుప్తంగా

శిక్షణ తరగతులకు దరఖాస్తుల ఆహ్వానం

టేకులపల్లి: సింగరేణి సేవాసమితి ఇల్లెందు ఏరియా ఆధ్వర్యంలో కోయగూడెం ఓసీ ప్రభావిత ప్రాంతాల నిరుద్యోగ మహిళలు ఉచిత వృత్తి శిక్షణ తరగతులకు దరఖాస్తు చేసుకోవాలని ఇల్లెందు ఏరియా జీఎం జాన్ ఆనంద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. టైలరింగ్, మగ్గం, బ్యూటీషియన్, కంప్యూటర్ కోర్సుల్లో ఆసక్తి ఉన్న మహిళలు ఈనెల 31లోపు ఇల్లెందు జీఎం కార్యాలయంలోని పర్సనల్ సేవాసమితి విభాగంలో , కేటీసీ ప్రాజెక్టు కార్యాలయంలోని పర్సనల్ విభాగంలో దరఖాస్తులు ఇవ్వాలని తెలిపారు. సెప్టెంబర్ నెలలో తరగతులు ప్రారంభం అవుతాయని పేర్కొన్నారు.

ఎంఈసీ సీట్లకు స్పాట్ అడ్మిషన్

పాల్వంచ: పాల్వంచ పట్టణంలోని నేషనల్ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో నిర్వహిస్తున్న మణుగూరు గురుకుల కళాశాలలో ఇంటర్మీడియట్ సీట్ల భర్తీకి సోమవారం స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్టు ప్రిన్సిపాల్ కీసర నాగేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఈసీ గ్రూప్ ప్రథమ సంవత్సరం నందు ఎస్సీ 14, ఎస్టీ 1, బీసీ 4, మైనార్టీ 1 ఖాళీలు ఉన్నాయని, 2022–23 విద్యా సంవత్సరానికిగాను రెగ్యులర్, సప్లమెంటరీ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

రైతుకు నష్టపరిహారం అందజేత

పాల్వంచరూరల్: మండలపరిధిలోని నాగారం కాలనీకి చెందిన భూక్యా వీరు పంట ఇటీవల నవభారత్ కంపెనీకి చెందిన వాటర్‌పైపులైన్ లీకై దెబ్బతినడంతో యాజమాన్యం శనివారం నష్టపరిహారం అందజేసింది. ఈ మేరకు స్పందించిన యాజమాన్యం బాధిత రైతుకు రూ.50 వేల చెక్కును కంపెనీ కార్యాలయంలో అందజేసింది. ఈ కార్యక్రమంలో బంజారా భవన్ వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్యా చందునాయక్, జగన్నాథపురం చందర్‌లు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం

పాల్వంచ: పట్టణ పరిధిలోని నవభారత్ ఏరియాకు చెందిన బంజారా నాయకుడు బానోతు రాము నాయక్‌కు బైపాస్ సర్జరీ అవ్వగా బంజరా భవన్ వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్యా ందు నాయక్ శనివారం పరామర్శించి రూ.10 వేల ఆర్థిక సాయం అందించారు. నాయకులు సీహెచ్ పెద్ద సత్యం, చిన్న సత్యం, సంగు అశోక్, మధు, నాగేంద్ర పాల్గొన్నారు.

వాటర్ ప్లాంట్ ఏర్పాటు

జూలూరుపాడు: కాకర్ల హైస్కూల్ విద్యార్థుల తాగునీటి అవసరాలకు హైకోర్టు న్యాయవాది హరి శ్రీధర్ ఆర్థిక సాయంతో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను హెచ్‌ఎం బి.బాలాజీ, ఎస్‌ఎంసీ చైర్మన్ రాచబంటి కృష్ణారావులు శనివారం ప్రారంభించారు. హెచ్‌ఎం బాలాజీ, ఉపాధ్యాయులు ఎం శ్రీనివాసరావు, శ్రీనివాసరెడ్డి, శ్రీనివాసరావు, సంపత్, రమేష్, పీఈటీ లక్ష్మయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

ఇల్లెందురూరల్: మండలంలోని బాలాజీనగర్, వేపలగడ్డ గ్రామాలలో సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను బీఆర్‌ఎస్ నాయకులు శనివారం ఆయా గ్రామాలలో ముగ్గురు లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి చెక్కులు అందజేశారు. బీఆర్‌ఎస్ మండల అధ్యక్ష కార్యదర్శులు శీలం రమేష్, ఖమ్మంపాటి రేణుక, వైస్‌ఎంపీపీ దాస్యం ప్రమోద్‌కుమార్, కో–ఆప్షన్ గాజీ, నాయకులు కోటి, తురక విజయ్, కుక్కమూడి మహేష్, యాకయ్య, నిమ్మల రాములు, పద్మ, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు గద్దర్ సంస్మరణ సభ

టేకులపల్లి: ప్రజా యుద్ధనౌక గద్దర్, ప్రజాస్వామికవాది జహీర్ అలీఖాన్ సంస్మరణ సభను ఆదివారం టేకులపల్లిలో నిర్వహిస్తున్నారు. ఈ విషయాన్ని తెలంగాణ ప్రజాఫ్రంట్ రాష్ట్ర కోకన్వీనర్ మెంతెన సంజీవరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10గంటలకు టేకులపల్లి మార్కెట్ యార్డులో జరిగే సభకు ప్రజాసంఘాలు, వివిధ పార్టీల నాయకులు హాజరవుతారని పేర్కొన్నారు. ప్రజాస్వామికవాదులు, మేధావులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

స్కీం వర్కర్ల నిరసన

ఇల్లెందురూరల్: మండలంలోని కొమరారం పీహెచ్‌సీలో విధులు నిర్వహిస్తున్న స్కీం కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ వర్కర్లు శనివారం నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరై నిరసన వ్యక్తం చేశారు. జోగ లక్ష్మి, రాములమ్మ, రజారాణి, గొగ్గెల నిర్మల పాల్గొన్నారు.

అక్రమ రవాణాపై నిఘా

కొత్తగూడెంటౌన్: మానవ అక్రమ రవాణాపై జిల్లాలో పటిష్టమైన నిఘాను ఏర్పాటు చేశామని అపరిచితులతో అప్రమత్తంగా ఉండాలని ఎహెచ్‌టీయూ ఎస్సై శ్రీనివాస్, షీటీం ఎస్‌ఐ పి.రమాదేవిలు అన్నారు. శనివారం కొత్తగూడెం పట్టణ పరిధిలోని కెఎస్‌ఆర్ పాఠశాలలో విద్యార్థులకు అవగాహన నిర్వహించారు. పోలీసులు రాంబాబు, మల్లికాంబ, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

ప్రతీ అడుగు పచ్చదనం వైపు

ఘనంగా కోటి వృక్షార్చన



సింగరేణి(కొత్తగూడెం): ఇల్లెందు గెస్ట్‌హౌజ్‌లో మొక్క నాటుతున్న సింగరేణి డైరెక్టర్లు



కొత్తగూడెం శ్రీరామచంద్ర కళాశాలలో మొక్కనాటి నీరుపోస్తున్న ఎమ్మెల్యే వనమా, అటవీ అధికారులు

సింగరేణి(కొత్తగూడెం): సింగరేణిలో ప్రతీ అడుగు పచ్చదనం అనే నినాదంతో మొక్కలు నాటి, గనులు, డిపార్ట్‌మెంట్‌ల వద్ద విరివిగా మొక్కలు పెంచాలని సింగరేణి డైరెక్టర్ పా ఎన్. బలరామ్ అన్నారు. శనివారం కొత్తగూడెం కార్పొరేట్ ఏరియా పరిధిలోని ఇల్లెందు గెస్ట్‌హౌజ్‌లో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కోటి వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా డైరెక్టర్ పా స్వయంగా సుమారు 200 మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఆపరేషన్స్ ఎన్వీకే శ్రీనివాస్, డైరెక్టర్ పీపీ వెంకటేశ్వరరెడ్డి, ఏజీఎం ఫారెస్ట్ వివేక్‌బాబు, ఎస్‌వోటూ డైరెక్టర్ పా వరప్రసాద్‌రావు, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ కళ్యాణ్, సెక్యూరిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చుంచుపల్లి: మండలంలోని 18 గ్రామ పంచాయతీల్లో సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు మొక్కలు నాటారు. 3 ఇంక్లైన్, గౌతంపూర్ గ్రామ పంచాయతీల్లో మండల ప్రత్యేక అధికారి, జెడ్పీ సీఈఓ మెరుగు విద్యాలత పాల్గొని మొక్కలు నాటారు. ఎంపీఓ గుంటి సత్యనారాయణ, సర్పంచ్‌లు మోతి, సుజాత, పంచాయతీ కార్యదర్శులు మదార్, భాషా, జ్యోతి, అనిల్, రాజు పాల్గొన్నారు.

పాల్వంచ: ప్రతీ వాడలో మొక్కలు నాటి వాటిని పర్యవేక్షించేలా చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ ఎ.స్వామి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని వెంగళరావు కాలనీలో మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ పక్కన స్థలంలో వెయ్యి మొక్కలు నాటే కార్యక్రమాన్ని కమిషనర్ ప్రారంభించారు. డీఈ మురళి, మేనేజర్ ప్రసాద్ బాబు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ లక్ష్మణరావు, ఏఈ కె.రాజేష్, పర్యావరణ ఇంజనీర్ ఫరీద్, ఆర్‌ఐ రామమూర్తి, సిబ్బంది పాల్గొన్నారు.

కొత్తగూడెంరూరల్: లక్ష్మీదేవిపల్లి మండలంలోని పోలీసు బెటాలియన్‌లో 6వ బెటాలియన్ కమాండెంట్ డి.శివప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఏఓ జి.వెంకటేశ్వర్లు, బెటాలియన్ యూనిట్ హాస్పటల్ డాక్టర్ ఎమ్.సుగుణ, అసిస్టెంట్ కమాండెంట్ ఆర్.నాగేశ్వరరావు, టి.కాళీదాసు, ఇ.వీరన్న, ఆర్‌ఐలు,ఆర్‌ఎస్‌ఐలు పాల్గొన్నారు.



పాల్వంచలో..

ఇల్లెందురూరల్: కోటి వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా మండలంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో అధ్యాపకులు, విద్యార్థులు మొక్కలు నాటారు. ప్రిన్సిపాల్ డాక్టర్ పోలారపు పద్మ, ధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పాల్వంచరూరల్: రాష్ట్రాన్ని హరిత తెలంగాణ తీర్చిదిద్దడమే సీఎం కేసీఆర్ లక్ష్యమని డీసీఎంఎస్ వైస్‌చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. మండల పరిధిలోని పాల్వంచ అర్బన్ పార్కులో మొక్కలను నాటారు. జెడ్పీటీసీ బరపటివాసుదేవరావు, ఎంపీడీఓ.బి.అప్పారావు, సీడీపీఓ కనకదుర్గ, సర్పంచ్‌లు మాలోతుహరి, భూక్యారవీందర్, విజయ్‌కుమార్, జర్పుల కాశమ్మ, ఏపీఓ పోరండ్లరంగా, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ రాంబాబు, రాజేశ్వరరావు, నగేష్, మాలోత్‌కోటినాయక్ సిబ్బంది పాల్గొన్నారు. మండలంలోని యానంబైల్ రేంజ్ పరిధిలోని ఉల్వనూరు, మందేరకలపాడు, బంజర, కిన్నెరసాని, యానంబైల్ గ్రామాల్లో వైల్డ్‌లైఫ్ శాఖ, గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో మొక్కలను నాటారు. సర్పంచ్‌లు వాసం రుద్ర, భిక్షం, నరేష్ వైల్డ్‌లైఫ్ సిబ్బంది పాల్గొన్నారు.



కొత్తగూడెంఅర్బన్: మొక్క నాటుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి



కొత్తగూడెంరూరల్: బెటాలియన్‌లో..

కొత్తగూడెంఅర్బన్: పట్టణంలోని 28వ వార్డులో మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. కౌన్సిలర్ ఆమని, ధర్మరాజు, ప్రసాద్, వేణు, మున్సిపల్ మేనేజరు సత్యనారాయణ, రవికుమార్, ఏఈ సాహితి పాల్గొన్నారు.



ఇల్లెందురూరల్: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో..



చుంచుపల్లి: మొక్క నాటుతున్న జెడ్పీ సీఈఓ



పాల్వంచరూరల్: రంగాపురంలో..

సీజనల్ వ్యాధుల నియంత్రణకు చర్యలు

జూలూరుపాడు: వర్షాకాలంలో వచ్చే సీజనల్, అంటువ్యాధుల నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నామని జూలూరుపాడు పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ తేజశ్విని అన్నారు. శనివారం స్థానిక పీహెచ్‌సీ ఆధ్వర్యంలో పడమటనర్సాపురం హెల్త్ సబ్ సెంటర్ పరిధిలోని దండుమిట్టతండాలో వైద్యశిబిరాన్ని నిర్వహించారు. వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. సీహెచ్‌ఓ వెంకటేశ్వర్లు, హెచ్‌ఎస్ రత్నకుమార్, హెచ్‌వీ సుభద్ర, ఏఎన్‌ఎం ఆదిలక్ష్మీ, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

పోస్టర్లు ఆవిష్కరణ

సుజాతనగర్: సెప్టెంబర్ 12న కొత్తగూడెం కొత్తగూడెం క్లబ్‌లో జరగనున్న భద్రాద్రి బీసీ గర్జనను జయప్రదం చేయాలని బీసీ సంఘం నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు బీసీ గర్జన వాల్‌పోస్టర్లను శనివారం విడుదల చేశారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు రెడ్డిమల్ల వెంకటేశ్వరరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు మెట్టెల సైదుబాబు, పసుపులేటి వీరబాబు, అశ్వారావుపేట నియోజకవర్గ అధ్యక్షుడు పల్లె వీర ప్రసాద్, మండలాధ్యక్షుడు మాచిన శ్రీకాంత్, నాయకులు విజయ్, సిలివేరు నవీన్, నల్లగొర్ల వేణు, ముత్తు, పుల్లారావు, వర్మ, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

శాంతిభద్రతలకు సహకరించాలి

టేకులపల్లి: టేకులపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని దుకాణాలు రాత్రి 10 గంటల లోపే మూసివేయాలని ఎస్సై గన్‌రెడ్డి రమణారెడ్డి అన్నారు. ఈ మేరకు శనివారం టేకులపల్లిలోని వర్తక సంఘం సభ్యులతో సమావేశం నిర్వహించారు. చోరీలు, అసాంఘిక కార్యకలాపాలు, ప్రమాదాల నివారణకు షాపుల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో టేకులపల్లి వర్తక సంఘం అధ్యక్షుడు గొట్టుముక్కల రామస్వామి, ఉపాధ్యక్షుడు బాబురావు, సభ్యులు గుంతోజు కృష్ణ, ముత్తుస్వామి పాల్గొన్నారు.

వైద్యశిబిరాలు నిర్వహించాలి

ఇల్లెందు: ఇటీవల కురిసిన వర్షాలకు గ్రామాలలో సీజనల్ వ్యాధులు ప్రభలుతున్నాయని, తక్షణం గ్రామాల్లో హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేయాలని పీవైఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేఎస్ ప్రదీప్ కోరారు. ఈ మేరకు శనివారం ఇల్లెందులో పీవైఎల్ జిల్లా కమిటీ సమావేశంలో ప్రజాపంథా కార్యాలయంలో నిర్వహించారు. పీవైఎల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వాసం బుచ్చిరాజు, వాంకుడోతు అజయ్, కుంజ అర్జున్, యనగంటి గణేష్, ఈసం కృష్ణ, సనప కుమార్, పూనెం మంగయ్య, వాంకుడోతు దేవా, కోర్సా రామకృష్ణ పాల్గొన్నారు.

మెడికల్ కళాశాల విద్యార్థులకు శిక్షణ



విద్యార్థులకు శిక్షణ ఇస్తున్న వైద్యులు

కొత్తగూడెంఅర్బన్: కొత్తగూడెం మెడికల్ కళాశాల విద్యార్థులకు శనివారం ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో 'బేసిక్ లైఫ్ సపోర్ట్' నందు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రముఖ వైద్యులు, అమెరికన్ హార్ట్ అసోసియేషన్ సర్టిఫైడ్ ట్రైనర్ డాక్టర్ మోటూరు ధరణీంద్ర, క్రిటి డాక్టర్ షకూర్‌లు కలిసి గుండెపోటు, ఇతర అత్యవసర వ్యాధులు సంభవించినప్పుడు రోగిని హాస్పిటల్‌కు తరలించే ముందు చేయాల్సిన 'మానిక్విన్' పై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.ఆర్.ఎల్.లక్ష్మణరావు, హాస్పిటల్స్ సీనియర్ జనరల్ మేనేజర్ కోనేరు కోటేశ్వరరావు, ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, ట్యూటర్లు, ఆఫీస్ స్టాఫ్ పాల్గొన్నారు.

అమిత్ షా పర్యటనను అడ్డుకుంటాం

జూలూరుపాడు: కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఆదివారం ఖమ్మం పర్యటనను అడ్డుకుంటామని నంగారా భేరి లంబాడీ హక్కుల పోరాట సమితి (ఎల్‌హెచ్‌పీఎస్) వైరా నియోజకవర్గ ఇన్‌చార్జ్ లకావత్ నాగేశ్వరరావు అన్నారు. శనివారం జూలూరుపాడులో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... తెలంగాణ ఏర్పడి పదేళ్లు అవుతున్నా కేంద్ర ప్రభుత్వం గిరిజనులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందన్నారు. ఎల్‌హెచ్‌పీఎస్ మండలాధ్యక్షుడు భూక్యా రవి, ఏన్కూరు మండలాధ్యక్షుడు వాంకుడోత్ నాగేష్, కిషన్ నాయక్, శివ, హాతిరాం, గణేష్, సాయి, పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం

సింగరేణి(కొత్తగూడెం): కొత్తగూడెం ఏరియా పరిదిలోని మహమ్మద్ నగర్‌లో ఏరియా శనివారం ఉచిత మెడికల్ క్యాంపును నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్, వైద్యులు జేతు రామ్, స్టాఫ్ నర్స్ ఎండీ.నజీమా బేగం, సీనియర్ పీఓ శ్రావణ్‌కుమార్, ఎంపీఓ వీరభద్రయ్య, ధరావత్ పార్వతి, సర్పంచ్ రంజాన్, శివ, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మహేష్ పాల్గొన్నారు

ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి



టేకులపల్లి: ధర్నా నిర్వహిస్తున్న ఆశా వర్కర్లు



ఇల్లెందురూరల్: వినతిపత్రం అందజేస్తున్న ఆశాలు

టేకులపల్లి: ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ నాయకులు అబ్దుల్ నబీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈమేరకు శనివారం సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశా వర్కర్లు తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి తహసీల్దార్ కృష్ణవేణికి వినతి పత్రాన్ని అందజేశారు. ఆశా యూనియన్ నాయకురాలు మజహరి అధ్యక్షతన జరిగిన సభలో కుంజా హైమావతి, చైతన్య, మంగతాయారు, రాజేశ్వరి, కుంజ జయా, రజిత, రమణ, లక్ష్మీ, రాణి విజయ పాల్గొన్నారు.

ఇల్లెందురూరల్: మెరుగైన వేతనం మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ మండలంలోని ఆశా కార్యకర్తలు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. అనంతరం తహసీల్దార్ రవికుమార్‌కు వినతిపత్రం అందజేశారు. అబ్దుల్ నబి, ఉమాదేవి, రేణుక, సునిత, రత్నకుమారి పాల్గొన్నారు.

పాల్వంచరూరల్: సీఐటీయూ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్ ఎదుట ఆశావర్కర్లు ధర్నా నిర్వహించి డీటీ వినయ్‌శీలా శ్రీరాంకు వినతిపత్రం అందజేశారు. జిల్లా ఉపాధ్యక్షులు దొడ్డ రవికుమార్, పట్టణ కన్వీనర్ కె.సత్య, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

జూలూరుపాడు: స్థానిక తహసీల్ ఎదుట ఆశ వర్కర్లు ధర్నా నిర్వహించారు. సీఐటీయూ మండల కన్వీనర్ నరేష్, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



పాల్వంచరూరల్: తహసీల్ ఎదుట ధర్నా



జూలూరుపాడులో..

మత్స్యకారుల సంక్షేమానికి కృషి

- ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు
- సింగభూపాలెంలో చేప పిల్లల విడుదల

సుజాతనగర్: మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. మత్స్యకారులకు ఉచితంగా ప్రభుత్వం అందజేసిన 7.41 లక్షల చేప పిల్లలను ప్రజాప్రతినిధులు, అధికారులతో కలసి సింగభూపాలెం చెరువులో శనివారం వదిలారు. అనంతరం స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ముఖ్యమంత్రి కేసీఆర్ మత్స్యకారులకు అత్యంత ప్రాధాన్యం కల్పించారని చెప్పారు. చేపలతో ఆదాయాన్ని పొందుతూ మత్స్యకారులు అభివృద్ధి చెందాలన్నారు. ఈ మేరకు ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలానికి రూ.27 కోట్ల ప్రత్యేక నిధులు మంజూరయ్యాయని, ఆ నిధులతో మండలాన్ని అభివృద్ధి నడిపించాలన్నారు. గృహలక్ష్మీ, రైతుబంధు, బీసీ మైనార్టీ పథకాలు నిరంతరం కొనసాగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మెన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, జిల్లా మత్స్యశాఖాధికారి వీరన్న, ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్యా రాంబాబు, సొసైటీ చైర్మన్ మండె వీరహనుమంతరావు, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు పెద్దమల్ల నరేంద్రప్రసాద్, ఎంపీటీసీలు మానస, శోభారాణి, గణేష్, ఎంపీడీ వెంకటలక్ష్మీ, తహసీల్దార్ శిరీష, నాయకులు గాజుల సీతారామయ్య, లావుడ్యా సత్యనారాయణ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెంకటేశ్వరరావు

ఎమ్మెల్యే వనమాకు సన్మానం

పాల్వంచ: బీఆర్‌ఎస్ పార్టీ కొత్తగూడెం టిక్కెట్టు ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావుకు రావడం పట్ల టీఆర్‌వీకేఎస్ ఆధ్వర్యంలో శనివారం పాత పాల్వంచలో కలిసి సన్మానించారు అనంతరం డీసీఎంఎస్ వైస్ చైర్మెన్ కొత్వాల శ్రీనివాసరావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దించినాల రాంబాబు, రాసూరి శ్రీనివాసరావు, 7వ దశ అధ్యక్ష కార్యదర్శులు తోట కోటేశ్వరరావు, ముత్యాల రాంబాబు, కోటిలింగం, రవికుమార్, రమేశ్, ధర్మపురి నాగేశ్వరరావు, పరమేశ్, నారందాసు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

'రాష్ట్రాన్ని దోచుకుంటున్న కేసీఆర్'



పాల్వంచరూరల్: మాట్లాడుతున్న అమంకర్



ఇల్లెందు: ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

పాల్వంచరూరల్: తెలంగాణ రాష్ట్రాన్ని తొమ్మిది సంవత్సరాల నుంచి కేసీఆర్ కుటుంబం దోచుకుంటుందని గోవా ఎమ్మెల్యే సంకల్ప్ అమంకర్, జిల్లా ఇన్‌చార్జ్ రాకేష్‌రెడ్డిలు విమర్శించారు. స్థానిక అంబేద్కర్ సెంటర్‌లో శనివారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. నేడు ఖమ్మంలో జరిగే కేంద్ర హోంశాఖమంత్రి అమిత్‌షా బహిరంగ సభకు నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. శ్రీనివాసకుమార్, నరేంద్రబాబు, రమేష్‌బాబులు పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో ర్యాలీ

ఇల్లెందు: కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా పర్యటనను విజయవంతం చేయాలని కోరుతూ ఇల్లెందులో బీజేపీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. శనివారం ఇల్లెందు పట్టణంలోని పలు వీధుల గుండా ర్యాలీ నిర్వహించి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహారాష్ట్ర విధాన సభ స్పీకర్ సమీర్ కునవార్, కొల్లి సంజీవరెడ్డి, బోడ సురేందర్, మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు, బలగాని గోపీకృష్ణ, నాళ్ల సోమసుందర్, ఊకె అబ్బయ్య, మావునూరి మాదవ్, రామయ్య, మిర్యాల వెంకన్న, మహేశ్వర్, మురళీకృష్ణ, రజత్ కోరి, శివకుమార్ ఖండేల్‌వాల్, రేవళ్ల నాగరాజు, మండవ రాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వ్యతిరేక విధానాలను తిప్పికొడదాం..

టేకులపల్లి: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 29న నిర్వహించే చలో హైదరాబాద్‌ను జయప్రదం చేయాలని ఐఎఫ్‌టీయూ నాయకులు దుబాకుల ప్రసాద్ పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం జాతీయ కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా కేటీసీలోని ఎల్‌ఎస్‌ఎన్ క్యాంపులో ప్రచారం నిర్వహించారు. కార్మికులు శంకర్, నరేష్ పాల్గొన్నారు.

పాల్వంచ: కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని కోరుతూ ఈనెల 29న చేపట్టిన చలో హైదరాబాద్ విజయవంతం చేయాలని ఐఎఫ్‌టీయు జిల్లా ఉపాధ్యక్షుడు గౌని నాగేశ్వరరావు అన్నారు. మున్సిపల్ కార్మికుల అడ్డా నందు సమావేశంలో మాట్లాడారు. నాయకులు మంకెన వెంకటేశ్వర్లు, రాములు, వెంకట నర్సు, కృష్ణ, రమణయ్య, లక్ష్మీ ప్రసాద్, వెంకన్న, వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి(కొత్తగూడెం): చలో హైద్రాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఐఎఫ్‌టీయూ కొత్తగూడెం రీజియన్ అధ్యక్షుడు మోత్కు రి మల్లికార్జున్ పిలుపునిచ్చారు. ఈ మేరకు కార్పొరేట్‌లోని రైటర్‌బస్తీలో ప్రచారం నిర్వహించారు. నాయకులు నెమిళ్ల సంజీవ్, గౌని నాగేశ్వరరావు, కరుణ, నాగలక్ష్మీ, కృష్ణ, నర్సింహా రావు, రామకృష్ణ, భగవాన్, సంధ్య, రాదమ్మ, నిర్మల, మరియమ్మ, వెంకటేశ్వర్లు, రమణ, కొండమ్మ, సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

జాబితాలో ఓటు పరిశీలించుకోవాలి

సింగరేణి(కొత్తగూడెం): ఓటర్లు జాబితాలో తమ పేర్లను సరిచూసుకోవడంతో పాటు 18ఏళ్లు నిండిన వారు ఓటరుగా దరఖాస్తు చేసుకోవాలని పదో వార్డ్ కౌన్సిలర్ మునిగడప పద్మ సూచించారు. వార్డులోని పలు ప్రాంతాల్లో ప్రత్యేక శిబిరాలను శనివారం పరిశీలించిన ఆమె ఓటర్లతో మాట్లాడారు. అలాగే, అర్హులైన యువతీ, యువకులు ఓటర్లుగా నమోదు చేసుకునేందుకు అవగాహన కల్పించాలని చెప్పారు. మున్సిపల్ ఉద్యోగులు శ్రీరాములు,కృష్ణ, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

కాంగ్రెస్ వస్తేనే సంక్షేమం

ఇల్లెందు: కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే సంక్షేమం సాధ్యమని జెడ్పీ చైర్మన్ కోరం కనకయ్య అన్నారు. శనివారం 8వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అంతకుముందు కోదండ రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా ఆయన్ను ఘనంగా సత్కరించారు. నాయకులు డానియేల్, లింగాల జగన్నాధం, బోగ నందకిషోర్, ఇమామ్, జీవీ భద్రం, మడుగు సాంబమూర్తి, బోళ్ల సూర్యం, చిల్లా శ్రీనివాస్, సర్పంచ్‌లు స్వాతి, చుక్కమ్మ, ఎంపీటీసీలు మండల రాము, పూనెం సురేందర్, ముక్తి కృష్ణ, తాటి భిక్షం, ప్రసాద్, నాగార్జున, ధనుంజయ్, శారద, సువర్ణ, సదానందం, సతీష్, వెంకన్న, ఆంజనేయులు పాల్గొన్నారు.

మదర్‌థెరిస్సా సేవలు మరువలేనివి

పాల్వంచ: మదర్ థెరిస్సా చేసిన సేవలు మరువలేనివని కటుకూరి అక్షయ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు కటుకూరి శేఖర్ బాబు అన్నారు. మదర్ థెరిస్సా జయంతి సందర్భంగా శనివారం స్థానిక ప్రాజెక్ట్ హాస్టల్‌లో థెరిస్సా విగ్రహానికి పాలాభిషేకం చేసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కిన్నెర శ్రీను, బర్ల విజయ, బడేటి వెంకటేశ్వర్లు, జర్పుల సెత్రాం, మంగ, బాలు, రక్ష, మార్తమ్మ, సురేశ్, నీల, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు. న్యూలైఫ్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు సాలి భాస్కర్ ఆధ్వర్యంలో సంస్థ కార్యాలయంలో థెరిరస్సా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి పేదలకు వస్త్రాలు పంపిణీ చేశారు. స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు.

కొత్తగూడెంఅర్బన్: కొత్తగూడెంలోని గిరిజన బాలికల హాస్టల్‌లో గాంధీపథం చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు చింతలచెర్వు గెర్షోము మదర్‌థెరిస్సా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ట్రస్ట్ సభ్యులు జ్ఞానవినోదిని, భానుమతి, ఖాజా, రాంచందర్, భాస్కర్, నర్సయ్య ఉన్నారు.

సింగరేణి(కొత్తగూడెం): కొత్తగూడెం ఏరియా పరిధిలోని రుద్రంపూర్‌లో మదర్ థెరిస్సా సేవా సంస్థ అధ్యక్షుడు గూడెల్లి యాకయ్య ఆధ్వర్యంలో థెరిస్సా చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. సర్పంచ్ గుమ్మడి సాగర్, బొట్ల ప్రభాకర్, పల్లి జయరాజు, శ్రీనివాస్, బొజ్జం సంపత్, ముఖేష్, తరుణ్, మాన్సింగ్, నాగమ్మ, లక్ష్మీ, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.



పాల్వంచ: కేక్ కట్ చేస్తున్న సంస్థ సభ్యులు



కొత్తగూడెంఅర్బన్: గిరిజన హాస్టల్‌లో..



సింగరేణి(కొత్తగూడెం): రుద్రంపూర్‌లో..